క్లుప్తంగా

ఎమ్మెల్యే అభినందన



జెఎల్ఎంలను అభినందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ తండాకు చెందిన ధరావత్ గణేశ్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందాడు. దీంతో శనివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆ యువకుడిని అభినందించి సన్మానించారు.

పెద్దశంకరంపేట(మెదక్): ఇటీవల వెల్లడైన ఫలితాల్లో జూనియర్ లైన్‌మెన్‌లుగా ఎంపికైన పలువురికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సన్మానించారు. శనివారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేటకు చెందిన సాయిలు, ఉత్తులూర్‌కు చెందిన సాదత్ హుస్సేన్, ఎల్.శివకుమార్‌గౌడ్‌లను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు తదితరులున్నారు.

సన్మానం



యువకులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో పోలీస్ ఉద్యోగాలు సాధించిన యువకులను ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, కృష్ణాగౌడ్, నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ, గంగాధర్, ఇంద్రారెడ్డి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వార్డులకు రెండేసి లక్షలు

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు రెండేసి లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. మున్సిపాలిటీలోని జనరల్ ఫండ్ నుంచి ప్రతీ వార్డుకు రెండు లక్షల వంతున కేటాయించి ఆయా వార్డుల్లో మురికి కాల్వలు నిర్మించాలని నిర్ణయించారు. ఇంకా పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, వైస్ చైర్మన్ నయిమోద్దీన్ పలువురు కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, సిద్ధీఖా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి

కొల్చారం(నర్సాపూర్): త్వరలో జరగబోయే ఎన్నికల్లో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం హలో మాదిగ.. చలో ఇందిరా పార్క్ యుద్ధభేరి కరపత్రాన్ని టీఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు స్వామి, సంజీవయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చలో ఇందిరా పార్కు కరపత్రం ఆవిష్కరణ

మెదక్ మున్సిపాలిటీ: మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని, జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయిపు జరిగాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ డిమాండ్ చేశారు. వర్గీకరణ సాధన కోసం నవంబర్ 23న నిర్వహించే చలో ఇందిరా పార్కునకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం మెదక్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి స్వామి, రాష్ట్ర కార్యదర్శి సంజీవయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎర్రలింగం, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు, జిల్లా నాయకులు దుర్గాపతి, ఆయా మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లు అందజేయాలి

- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్
- కలెక్టరేట్ ఎదుట గొల్లకురుమల నిరసన



అదనపు కలెక్టర్ రమేశ్‌కు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, నాయకులు

మెదక్ కలెక్టరేట్: గొల్లకురుమలకు ప్రభుత్వం గొర్రెల యూనిట్లను వెంటనే అందజేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి గొల్లకురుమలకు తమకు వెంటనే గొర్రెల యూనిట్ అందజేయాలని మెదక్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళీయాదవ్‌ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను సబ్సిడీపై ఇవ్వాల్సిన గొర్రెలను నగదు బదిలీ పథకం ద్వారా పంపిణీ చేయాలన్నారు. జిల్లాలోని ఎంతో మంది గొల్లకురుమలు గొర్రెలు వస్తాయన్న ఆశతో అప్పులు చేసి వారి వాటాధనం చెల్లించారని తెలిపారు. డబ్బులు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వం లబ్ధిదారులకు గొర్రెలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. దళారుల ప్రమేయం లేకుండా నాణ్యమైన గొర్రెలు అందించాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గండి మల్లేశ్ యాదవ్, చోళ రాంచరణ్ యాదవ్, మహేశ్‌యాదవ్, భూపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): బొమ్మారం నుంచి తరలుతున్న యాదవులు

వెల్దుర్తి(తూప్రాన్): ఎమ్మెల్యేల జోక్యం లేకుండా డీడీలు కట్టిన ప్రతీ ఒక్కరికీ గొర్రెలు పంపిణీ చేయాలని మెదక్‌లో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల నుంచి యాదవులు భారీగా తరలివెళ్లారు.

కల్తీకల్లు తయారీదారులపై చర్యలు తీసుకోండి

- శివ్వంపేట గ్రామస్తుల డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

శివ్వంపేట(నర్సాపూర్): కల్తీకల్లు తయారు చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని శివ్వంపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం శివ్వంపేటలో కల్తీకల్లు విక్రయాలు బంద్ చేయాలని గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. శివ్వంపేటలో ఈత, తాటి చెట్లు లేకున్నా.. మత్తు పదార్థాలతో కల్తీ కల్లు తయారు చేస్తు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. చెట్లు లేకుండానే కల్లు ఎలా తయారీ చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ప్రభుత్వ నిషేధిత, ప్రాణాంతక రసాయనాలు కలుపుతూ కల్తీకల్లు తయారు చేస్తు విక్రయిస్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి కల్తీకల్లును అరికట్టి అమ్మకం దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సాపూర్ రూరల్: రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెద్ద చింతకుంట జల హనుమాన్ ఆలయం ఆవరణలో రైతుల డిమాండ్లకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రైతుల మేలుకోరే పార్టీలకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో రైతురక్షణ సమితి జిల్లా అధ్యక్షులు యాదాగౌడ్, నాయకులు శ్రీశైలం యాదవ్, వెంకటేశం, మైసయ్య, మాణయ్య, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ మాటిచ్చి.. తప్పారు



సమావేశంలో మాట్లాడుతున్న బస్వరాజ్

మెదక్ కలెక్టరేట్: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ మాటిచ్చి తప్పారని, దీంతో కార్మికులు నేటి నుంచి సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్ పేర్కొన్నారు. శనివారం మెదక్‌జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తోపాటు ఇతర ముఖ్య అధికారులకు 14 రోజుల ముందుగా సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గోపాల్, పద్మారావు, ప్రశాంత్, రాజశేఖర్, శంకర్, మున్సిపల్ కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అలంపూర్ బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో అలంపూర్‌లో తలపెట్టిన మాదిగల మహా పాదయాత్రలో పాల్గొనేందుకు మాసాయిపేట నుంచి ఆ సంఘం జిల్లా నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. మురళి, కొమ్ము శేఖులు, పర్వ రాములు, సామేల్, సుధాకర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

◆ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మండల బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం అన్నారు. శనివారం మండలంలోని పర్కింబడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల కృష్ణ, సత్యనారాయణ, రాములు, అర్జున్, శ్రీనివాస్, కృష్ణ, రమేశ్, కుమార్, నగేశ్, సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

◆ అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యపరీక్షలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేట, వెంకట్రావ్‌పేట, సదాశివపల్లి, కౌడిపల్లి, నాగ్సాన్‌పల్లి తదితర గ్రామాల్లో శనివారం ఏఎన్ఎంలు వైద్యసిబ్బంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయా కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

◆ పనులు ప్రారంభం

నిజాంపేట(మెదక్): మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మన ఊరు – మనబడి పథకంలో భాగంగా అదనపు గదుల నిర్మాణ పనులను ఎంపీపీ సిద్ధరాములు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరిరెడ్డి, ఉపసర్పంచ్ బాబు, ఇరిగేషన్ డీఈ శ్రీధర్, ఏఈ కుశాల్, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ బాగులు, నందిగామ ఎంపీటీసీ సురేశ్, హెచ్ఎం ప్రభాకర్, రాజు, లక్ష్మీనర్సింలు, మహేందర్, ఉపాధ్యాయులు వినోద్ స్వామి, నర్సింలు, అరుణ, శ్వేత, పావని పాల్గొన్నారు.

◆ ఎంపీడీఓకు షోకాజ్ నోటీస్

రేగోడ్(మెదక్): ఎంపీడీఓ సీతారావమ్మకు జెడ్పీ సీఈఓ శైలేశ్ శనివారం షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఎంపీపీ సరోజన ఎంపీడీఓపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇటీవల జెడ్పీ సీఈఓ శైలేష్ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేశారు. పై విషయమై ఎంపీడీఓను ఫోన్‌లో ప్రస్తావించగా.. తనకు షోకాజ్ నోటీస్ వచ్చింది నిజమేనని, ఆ నోటీస్‌కు జవాబు కూడా ఇచ్చానని తెలిపారు.

◆ గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల అందజేత

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో శనివారం గృహలక్ష్మి లబ్ధిదారులకు మండల ఎంపీపీ సిద్ధరాములు ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వర్ చారి, సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరిరెడ్డి, ఉపసర్పంచ్ బాబు, బీఆర్ఎస్ నాయకులు రాజు, వై. వెంకటేశం, లక్ష్మీనర్సింలు, రంజిత్ గౌడ్, సిద్ధరాంరెడ్డి, రవీందర్, సుధాకర్, మహేశ్ పాల్గొన్నారు.

◆ పోలింగ్ బూత్‌ల పరిశీలన

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల, అక్కన్నపేట గ్రామాల్లో పోలింగ్ భూత్‌ల ఏర్పాటు కోసం కేటాయించిన గదులను శనివారం మెదక్ ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్ పరిశీలించారు. తహసీల్దార్ రజని, ఆర్ఐ రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

◆ హామీల అమలులో ప్రభుత్వం విఫలం

వెల్దుర్తి(తూప్రాన్): బంగారు తెలంగాణ పేరిట ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని మాసాయిపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఆరోపించారు. మాసాయిపేటలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వంటి పథకాలను కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే అందజేస్తున్నారని వాపోయారు. ఉప సర్పంచ్ నాగరాజు ఉన్నారు.

◆ వ్యవసాయ స్థితిగతులపై అధ్యయనం



నర్సాపూర్ రూరల్: గ్రామీణ వ్యవసాయ స్థితిగతులపై విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారని తునికి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శంబాజీ దత్తాత్రేయ నల్కర్ తెలిపారు. శనివారం మండలంలోని అవంచలో గ్రీన్ ఫీల్డ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు రావెప్‌లో భాగంగా గ్రామ పటం వేసి, నేల రకాలు, పంటల నమూనా వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, శాస్త్రవేత్త రవికుమార్, విద్యార్థులు సంకేత, కీర్తి, హర్షిత, కావ్య, శిరీష, శరత్ పాల్గొన్నారు.

◆ పశువైద్యుల సలహాలు పాటించాలి

వెల్దుర్తి(తూప్రాన్): పశువైద్యుల సలహాలు రైతులు పాటిస్తే పాడి ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని వెల్దుర్తి సర్పంచ్ భాగ్యలక్ష్మి అన్నారు. పంచాయతీ పరిధి శేరీల గ్రామంలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. శిబిరంలో పశు వైద్య సిబ్బంది ఫజల్, వేణుగోపాల్, వెంకట్, రమేశ్, భాస్కర్ ఉప సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

చేగుంట(తూప్రాన్): ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధక్షుడు బైండ్ల సత్యనారాయణ అన్నారు. చేగుంటలో ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం రోజున సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ఆత్మగౌరవ సభకు అన్ని గ్రామాల ముదిరాజ్‌లు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈసభకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, కాసాని జ్ఞానేశ్వర్ హాజరవుతున్నారని పార్టీలకు అతీతంగా ముదిరాజ్‌లు ఈ సభను విజయవంతం చేయాలని తెలిపారు. మాజీ సర్పంచ్‌లు బాలచందర్, నాగభూషణం, శ్రీకాంత్, భిక్షపతి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): చట్ట సభల్లో ముదిరాజ్‌లకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని ముదిరాజ్ నాయకులు, మండలంలోని రంగాయపల్లి సర్పంచ్ నాగభూషణం అన్నారు. శనివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల మండల బీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్‌తో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చట్ట సభల్లో ముదిరాజ్‌లకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్‌లు పాల్గొన్నారు.